శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గ్రామస్థాయి పాలనతోనే అభివృద్ధి



**ఇందుకూరుపేట, జూలై 21, ప్రభాతవార్త** గ్రామస్థాయి పాలనతో గ్రామాలతో పాటు దేశ స్థాయిలో అభివృద్ధి వేగంగా చెందుతుందని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పున్నూరు గ్రామంలో సచివాలయ బిల్డింగ్, సిమెంటు రోడ్డు ప్రారంభోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామ స్థాయి పాలన, ప్రజల వద్దకే పరిపాలన వలన కేవలం గ్రామాభివృద్ధి కాకుండా దేశ స్థాయి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. పున్నూరు గ్రామంలో 40 లక్షల రూపాయలతో సచివాలయ భవనాన్ని నిర్మించి ప్రారంభించడం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరమన్నారు. త్వరలోనే ఆర్‌బీకే భవనం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, యువనేత దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, గుణపాటి సురేష్‌రెడ్డి, గూడూరు ప్రభాకర్‌రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, అధికారులు, వైసీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడోరోజు వైభవంగా కోటి కుంకుమార్చన



**బుచ్చి జులై 21 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి సన్నిధిలో మూడోవరోజు శుక్రవారం అత్యంత వైభవంగా కోటికుంకుమార్చన కార్యక్రమాన్ని నిర వ్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా తమ్మినేని మల్లికార్జుననాయుడు, ప్రమీలమ్మ దంపతులు వ్యవహారించారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు వేలాది మంది భక్తులు 3 వ రోజు శుక్రవారం కోటికుంకుమార్చన కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం జరిగిందని భక్తులందరికి బోజన కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి గోపూజా కార్యక్రమంతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉదయం ఉభయకర్తల ఆహ్వానం నందీశ్వరపూజ, లక్ష్మీగణపతి పూజ, సుబ్రమణ్యస్వామి పూజ, శ్రీచక్ర మహానావరణ పూజ, మధ్యాహ్నం క్షీరాతర్పణం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రికి సుహాసిన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గోని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## ముఖ్యమంత్రి వాఖ్యలకు "గాడిద"తో వినూత్నరీతిలో నిరసన



**నెల్లూరు, జులై21 ప్రభాతవార _-విద్య** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్. జనగ్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలకు నిరసగా జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో గాడిదతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. శుక్రవారం నగరంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఓ గాడిదను తీసుకువచ్చి దాని మెడలో సిబిఐ దత్తపుత్రుడు అంటూ ఓ బోర్డును వేసి, ఎన్నిసార్లు చెప్పినా అర్ధంకాదా ఒక్కట్టే ఒంద్రిపుచేస్తునా న్నవా అంటూ వినూత్న రీతిలో వారి భావాలన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతు వాలంటీర్ వ్యవస్థలో లోపాలను తెలుపుతూ వారి సందేహాలను అడిగిన తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి అధిచేత కాక వారి వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ కాలం వెల్లదీస్తున్నారని ఇది సరైన పద్దతి కాదని తెలిపారు. స్వయానా ముఖ్యమంత్రి ఇంట్లో ఉన్న అనేక సంభందాల గురించి తమకు కూడా తెలుసునని, కానీ తమ పార్టీ అదినేత తమకు గౌరవంగా మాట్లాడే సంస్కారాన్ని ఇచ్చారని, కేవలం అందువల్లే తాము వ్యక్తిగత విమర్శలు చేయటంలేదన్నారు. గురువింద గింజలాగా పక్కవారి వ్యక్తిగత విషయాలపై మాట్లాడే ముఖ్యమంత్రి వారి ఇంట్లో పరిస్థితులను బేరీజు వేసుకోవాలని సూచించారు. వాలంటీర్ల పర్యవేక్షణలో ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తు, ఐ ప్యాక్ టీంకు అందించటం దారుణమన్నారు. నిన్న జిల్లాలో జరిగిన సంఘటనలపై ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతు బ్రాహ్మణకాకలో రైతులకు అందాల్సిన నష్టపరిహారం రూ. 80లక్షలకు పైగా వాలంటీర్లు దురిర్వనియగం చేశారని చెప్పారని గుర్తుచేశారు. అలాగే గోదావరి జిల్లాల్లో ఓ మహిళ ఎలాంటి ఐడి కార్డు లేకుండా ప్రజల వ్యక్తిగత వివరానలు సేకరిస్తూ ప్రజలు తరగబడిన వీడియో వైరల్‌గా మారిందని, అలాగే మరో చోట వాలంటీర్ మహిళలతోదురుసుగా ప్రవర్ధించారని కేసు నమోదు చేయటం జరిగిందన్నారు. ఇంతలా వాలంటీర్లు తప్పుడు పనులకు పూనుకుంటుంటే తమ అధినేత ప్రశ్నిస్తేదానికి సమాదానం చెప్పాలింది పోయి వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటన్నారు. కొందరు వాలంటీర్లు చేస్తున్న తప్పు ్వలను మాత్రమే తమ అధినేత ప్రస్తావించారని, వారు చేస్తున్న తప్పుడు పనులతో అందరూ వాలంటీర్లకు చెడ్డపేరు వస్తు ందన్నారు. కేవలం 5వేల జీతం తీసుకుని పనిచేస్తున్న వారికి ప్రభత్వు లాగిన్స్ ఇవ ్వటం ఎంత వరకు సభబు అని ప్రశ్నించారు. బ్రాహ్మణకాకలో జరిగిన అవినీతికి ఎవ్వరు బాధ్యత వహించాలి, వాలంటీర్లు అందరూ తమ పిల్లలే అన్న ముఖ్యమంత్రి ఇందుకు బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు. గత నాళుగేళ్లలో ప్రజలను నానా ఇబ్బందులకుగురిచేస్తున్న వైకాపా కు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇకనైనా వైకాపా నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు సుధామాదవ్ , కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నిర్మల, సురేష్, చిన్నరాజా, షాజహాన్, ఖలీల్, హేమచంద్ర, వర, మౌనేష్, హరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## 23 నుండి నగరంలో రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలు



**నెల్లూరు, జులై21 ప్రబాతవార్త-విద్య** ఈనెల 23నుండి నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో రాష్ట్రస్థాయి అండర్-17 బాల బాలికల బాడ్మింటన్ పోటీలను నిర్వహించనున్నామని బాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే నెల్లూరు క్రీడాకారులకు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 25వరకు జరిగే ఈ పోటీల్లో 13 జిల్లాల నుండి 300కు పైగా క్రీడాకారులు, 50మందికిపైగా అఫిషీయల్స్ పాల్గొననున్నారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించి జాతీయపోటీలకు ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జి.వెంకట శ్రీకాంత్, తాళ్లపాక వరప్రసాద్, కోచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, జూలై 21, ప్రభాతవార్త** : నేతన్న నేస్తం కార్య క్రమంలో పాల్గొనేందుకు వెంకట గిరి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి వెంకటగిరి హెలిప్యాడ్ వద్ద రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు.

## చేనేత వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ధిక భరోసా



**నెల్లూరు అర్బన్, జూలై 21, ప్రభాతవార్త** చేనేతల వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ధిక భరోసా కల్పించి వారి అభివృద్ధికి బాటలు వేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ అన్నారు. జిల్లాలో వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా 2023-24 సంవత్సరానికి గాను శుక్రవారం ఉదయం 5వ విడత వైఎస్సార్ నేతన్న నేస్తంను రాష్ట్ర వ్యాప్తంగా 80,686 మంది నేతన్నలకు రూ.193.64 కోట్లను తిరుపతి జిల్లా, వెంకటగిరి సభ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా, స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఆనందకుమార్, తోగటవీర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఆదిలక్ష్మి, చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, తోగటవీర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఆదిలక్ష్మి, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ఆనందకుమార్‌లతో కలిసి వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద జిల్లాలోని 3,966 మంది చేనేత కార్మిక లబ్దిదారులకు రూ.9,51,84,000ల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ మాట్లాడుతూ చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.24వేల వంతున ఆర్ధిక సహాయం అందిస్తున్న ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.24వేల వంతున ఆర్ధిక సహాయం అందిస్తు వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ధిక భరోసా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదో విడత కింద నేడు 2023-24 సంవత్సరానికి గాను చేనేత కార్మికులకు ఆర్ధిక సహాయం చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా వెంకటగిరి నుండి ప్రారంభించారన్నారు. జిల్లాలో 3,966మంది లబ్దిదారులకు రూ.9,51,84,000లు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చేనేత కార్మికులకు అండగా ఉంటూ వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ఆర్ధిక భరోసా కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## సాంకేతికతతో పెండింగ్ కేసులను త్వరితగతిన చేధించాలి



**నెల్లూరుక్రైమ్, జూలై 21, ప్రభాతవార్త** సాంకేతికతతో పెండింగ్ కేసులను త్వరితగతిన చేధించాలని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. నగరంలోని స్థానిక ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో చోటుచేసుకున్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు పరిధిలోని అంశాలను పరిగణలోకి తీసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. పేకాట, కోడిపందాలు, ట్రిపుల్ రైటింగ్, డ్రండ్ అండ్ డ్రైవ్ వంటి ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలని, దిశ కాల్స్, 112, డయల్ 100 వంటి అత్యవసర నెంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌కు, ఎన్‌హెచ్‌ఆర్‌సీ, ఎస్‌హెచ్‌ఆర్‌సీ ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతతో తక్షణం స్పందించాలని అన్నారు. రౌడీలు, సస్పెక్ట్‌లు, పాత నేరస్తులు కదలికలపై నిఘా ఉంచి, తరచుగా కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో పరివర్తనకు గట్టిగా కృషి చేయాలని, విచారణ దశలో ఉన్న కేసులను సాంకేతిక పరిజ్ఞానాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తు చేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలని తెలిపారు. యాసిడ్, బాణసంచా, మందుగుండు సామాగ్రి తయారీ కేంద్రాలకు, వాటిని నిల్వ ఉంచే గోదాములకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు ఉండాలని, పోలీసు అధికారులు వాటిని సందర్శించి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పీఓసీఎస్ఓ అండ్ రేప్‌కేసులు, డెయాయిటి, రాబరీ, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్ పీసీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓకు సంబంధించి పెండింగ్ రిపోర్టుఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూ, ఎన్‌డీపీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్‌వారీగా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ పెండింగ్ కేసుల చేధింపునకు, పరిష్కారానికి నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెలుకువలపై దిశానిర్దేశం చేశారు. ప్రాపర్టీ కేసులు విషయంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రాపర్టీ కేసులను త్వరితగతిన చేదించి, బాధితులు నష్టపోయిన సొమ్మును రికవరి చేసి, వారికి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహన తనిఖీలు చేపట్టి ఎంవీ చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించేలా చూడాలని, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, సైబర్ నేరాలు, ఎల్‌హెచ్‌ఎంఎస్, దిశ యాప్ లపై అవగాహన కల్పించాలని సూచించారు. గత మాసంలో ప్రతిభ కనపరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, అన్ని సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ పార్కు ఆధునీకరణ పనులు పూర్తి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 21, ప్రభాతవార్త** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిన్న పిల్లల పార్కులో జరుగుతున్న ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి స్థానిక చిల్డ్రన్స్ పార్కులో జరుగుతున్న పనులను కమీషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో చిన్న పిల్లల ఆటవిడుపు వస్తువులు, వివిధ రకాల ప్లే గ్రౌండ్స్, పచ్చదనాన్ని పెంపొందించే మొక్కలు, వాకింగ్ ట్రాక్, వ్యాయామ ఉపకరణాలు, స్విమ్మింగ్ పూల్, మంచి నీటి సౌకర్యాలు, బెంచల ఏర్పాటు, విద్యుత్ దీపాలు, సెక్యూరిటీ విభాగం, తినుబండారాలు షాపులు తదితర అంశాలను కమీషనర్ పరిశీలించారు. పార్కులోని సందర్శకులతో కమీషనర్ ప్రత్యక్షంగా మాట్లాడి అవసరమైన సదుపాయాల గురించి విచారించారు.

అన్ని వయసుల ప్రజలు పార్కులను ప్రతిరోజు సందర్శించి ఆటవిడుపు పొందేలా అన్ని వసతులను కల్పించనున్నామని అభివృద్ధి పనులను ప్రణాళికబద్దంగా పూర్తి చేసి పార్కును త్వరలో సందర్శకులకు అందుబాటులో తేనున్నామని వెల్లడించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న నైట్ షెల్టర్ పనులను కమీషనర్, మెప్మా పీడీ రవీంద్రతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్ కుమార్, ఈఈ సంజయ్, డీఈఈ, ఏఈలు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు రైతుల సమావేశం



**మర్రిపాడు, జులై21 ప్రభాతవార్త:** మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డులో శుక్రవారం రైతులతో సమావేశం నిర్వహించారు. పొగాకుబోర్డ్ మేనేజర్ దామోదర్ పొగాకు వేలం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పొగాకు పంట రైతులకు మంచి ఆదాయాన్ని ఇస్తుందని దీనివలన రైతులు వచ్చే సంవత్సరానికి అధిక ధరలకు పొగాకు బ్యారన్లు , పొలాలు లీజుకు తీసుకుంటున్నారని తెలిసిందని దీని వలన ఖర్చులు బాగా పెరిగినష్టాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున రైతులు పొగాకు బోర్డు అనుమతించిన మేరకే పొగాకు పండించాలని ఎక్కువగా పంటను పండిచడం వలన డిమాండ్ తగ్గి నష్టాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున పొగాకు బోర్డు 2023-24 పంట కాలానికి గత పంటకాలంలో ఇచ్చినట్లే ఆంధ్రప్రదేశ్‌కు 142 మిలియన్ కిలోల ఉత్పత్తికి అనుమతి ఇచ్చిందని, కరోనా కారణంగా విదేశాల్లో పొగాకు పంట తగ్గి మన పొగాకు మంచి డిమాండ్ వచ్చిందని, వచ్చే సంవత్సరం అన్ని దేశాల్లో పొగాకు పంట పెరిగితే డిమాండ్ తగ్గుతుందన్నారు. పొగాకు బోర్డు ద్వారా ఎరువులు, ఇతర ఇన్‌పుట్, ఫర్టిలైజర్ ఇండెంట్ లను 26వ తేదీ లోప ఉివ్వాలని, సిటిఆర్ కందుకూరి వారి ద్వారా పొగాకు విత్తనాలు 19వ తేదీ నుడి ఇస్తున్నారని అలాగే కమర్షియల్ నారుమడి రైతులు ఆగస్ట్ 1నుండి సిటిఆర్ఐ కందుకూరులో ఇవ్వబడతాయన్నారు. రైతులు భూసారనాన్ని పెంచుకునేందుకు ప్రతి రైతు వారి పొలంలో తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువులను పెంచాలన్నారు. పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్, బోర్డు సిబ్బంది, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పవన్‌పై ముఖ్యమంత్రి వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటు



**నెల్లూరు, జులై21 ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటని, ఇకనైనా వైకాపా నాయకులు ఇటువంటి విమర్శలను మానుకోవాలని జనసేన జిల్లాఅధ్యక్షులు మనుక్రాంత్ చెనా న్నరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతు ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని మరచి తమ పార్టీ అధినేతను విమర్శించటం సరైన పద్దతి కాదన్నారు. ముఖ్యమంత్రి పర్యటన కోసం తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను హౌస్ అరెస్టులు చేయటం అప్రజాస్వామికమన్నారు. దీనిని తమ పార్టీ తరవునతీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ముఖ ్యమ ంత్రి ఏ ప్రాంతానికి వెలితే ఆప్రాంత ప్రజలు భాయాందోళణలకు గురి అవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి అయి వుండి ఇలాంటి దిగజారుడుమాటలు మాట్లడటం రాజయకీల్లో మాయని మచ్చఅని హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత సమాచారం వాలంటీర్లకుఎందుకు ఇవ్వాలి, అవి వారి వద్ద సురక్షితంగాఉంటాయా అని తమ అధినేత ప్రశ్నిసే దానికి సమాధానం చెప్పలేని ముఖ్యమంత్రి ఇంతటి దిగజారుడు మాటుల మాట్లాడటంశోచనీయమన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలకు యావత్‌రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని, వైకాపా పాలనలో ప్రజలు కష్టాలు, నష్టాలు, కన్నీళ్లు, దౌర్జన్యాలను చూస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకు ఇటువంటి నీతిమాలిన రాజకీయాలకు వైకాపా పాల్పడుతుందని ఆరోపించారు. రాయలసీమనుండి సుమారు 7మందికి పైగా ముఖ్యమంత్రులుగా వ్యవహరించినా ఇలాంటి రాజకీయాలను ఎవ్వరు చేయలేదన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు వ్యక్తిగత విమర్శలను మానుకోకపోతే తగిన మూల్య ం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.ఆలియా, పవన్, కంతర్, కరీమ్, రేవంత్, సౌమ్య, సాయి,శ్రీకాంత్, ఉదయ్, అలేఖ్, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు పొదలకూరులో టిడిపి కార్యాలయం ప్రారంభం

**పొదలకూరు జులై 21 ప్రభాతవార్త** పట్టణంలోని నరసారెడ్డి కాలనీ పాతఫైర్ ఆఫీస్ వీధిలో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్నిప్రారంబిస్తున్నట్లు మండల పార్టీ అద్యక్షులు తలచిరు మస్తాన్‌బాబు ,పట్టణ అద్యక్షులు బొద్దులూరు మల్లికార్జునాయుడుశుక్రవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి టిడిపి జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యులుసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొంటారని చెప్పారు. టిడిపినాయకులు కార్యకర్తలు ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎంపి మాగుంటను సత్కరించిన వెంగళ్‌రెడ్డి



**కావలి, జులై 21 ప్రభాతవార్త** ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డిని కావలికి చెందిన మాజీ ఎమ్మెల్యే విష్ణు అనుయాయుడు పంగా వెంగళ్‌రెడ్డి దుశ్సాలువతో సత్కరించారు. ఒంగోలులోని ఎంపి కార్యాలయంలో శుక్రవారం పంగా వెంగళ్‌రెడ్డి అక్కడికి వెళ్లి సత్కరించి ఆయనతో మాట్లాడారు. వెంగళ్‌రెడ్డితో పాటు ఐ.వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**మర్రిపాడు,జులై21ప్రభాతవార్త:** మండలంలోని ఇర్లపాడు ప్రాధమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా పని చేసి బదిలీపై వెళ్ళిన మంజులాకుమారి, ప్రమీల, ప్రకాశం, శ్రీనివాసులు, పెంచలరెడ్డి, భారతి, రవిలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ బదిలీ పొందన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని, పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈపాఠశాలలో 10 సంవత్సరాలకు పైగా పనిచేసిన ఉపాధ్యాయురాలు ప్రమీల గ్రామానికి చెందిన కోడలు కావడంతో గ్రామానికి చెందిన మహిళలు, బంధుమిత్రులు అధికసంఖ్యలో తరలి వచ్చి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్జీ రాజేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ పెంచలయ్య, గుర్రం నాగేశ్వరరావ్, పేరంట్స్ కమిటీ చైర్మెన్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు రమేష్, సుధాకర్, మౌనిక, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పదంగా మారిన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు



**వింజమూరు,జులై21ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని సుజాతనగర్ కాలనీలో వివాదాస్పదంగామారిన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శుక్రవారం సర్పంచ్ నల్లగొండ్ల సృజన, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డిలు చర్యలు చేపట్టారు. సుజాతనగర్‌లోని మసీదుపైభాగాన నివాసమున్నవారికి డ్రైనేజీ నీరు వెళ్ళేందుకు తీస్తున్న కాలువను కాలనీలోని కొందరు అభ్యంతరం తెలపడంతో జడ్పీటిసి , సర్పంచ్ చొరవ తీసుకొని డ్రైనేజీ నీరు వెళ్ళేందుకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ఎవరికీ ఇబ్బందిలేకుండా పాతూరు చెరువునుండి పలమరాజు వాగుచెరువులోకి వెళ్ళే కాలువ పూడితీయించి నీరు వెళ్ళేలా చేస్తామని చెప్పడంతోఅక్కడున్నవారు కొందరు ఒప్పుకొనకపోవడంతో కొద్దిసేపు వాదన జరిగింది. అనంతరం జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీనీరు వెళ్ళేందుకు ఎవరు అభ్యంతరాలు తెలిపినా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సర్వే చేయించి పూర్తిస్థాయిలో కాలువ తీస్తారన్నారు. కావున ఎవరూ వివాదాలకు దిగకుండా సామరస్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గడపగడపకు మన ప్రభుత్వం



వింజమూరు,జులై21ప్రభాతవార్త: వింజమూరు మండలం కాటేపల్లి గ్రామపంచాయతీలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కాటేపల్లి లో జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారన్నారు. ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో అధికారుల స్వీయపర్యవేక్షణలో పరిశీలించి వాటికి పరిష్కార మార్గం చూపడమే గడపగడపకు మన ప్రభుత్వం ఉద్దేశమన్నారు. ఉదయం 10గంటలకు కాటేపల్లి మెయిన్, సాయంత్రం 3నుండి కాటేపల్లి బిసికాలనీ, 23న ఉదయం 10గంటలకు తమిదపాడు, సాయంత్రం మాధవనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున మండలంలోని జడ్పీటిసి సభ్యులు , ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు , సర్పంచ్‌లు , వార్డు సభ్యులు ,జెసిఎస్ కన్వీనర్‌లు , ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. కావున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులు

**బుచ్చి జులై 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం విద్యుత్ సబ్‌స్టేషన్ మెయిన్‌టెన్స్ ( మరమ్మత్తులు) కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్ ఏఇ సురేష్‌బాబు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## 23న టీచర్స్‌ట్రైనింగ్ ప్రోగ్రామ్

**నెల్లూరు,జులై21 ప్రభాతవార్త-విద్య** తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న నగరంలోని స్థానిక ముత్తుకూరురోడ్డు పార్ధసారధి నగర్‌లోని సద్గురు సిల్వర్‌ఓక్స్ పాఠశాలలో టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ని నిర్వహించనున్నామని అపుస్మా జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు నేలనూతల శ్రీధర్, పివి.కృష్ణారరావులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో 9,6,7 తరగతుల పాఠ్యంశాల్లో జరిగిన మార్పులపై రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ చే తమ అసోసియేషన్ లో ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాశాఖ అదికారిణి గంగా భవాని లు ముఖ్యఅతిధులుగా పాల్గొంటారన్నారు. జిల్లాలోని అపుస్మా పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయ్యాలని వారు కోరారు.

## బీమా సొమ్మును పక్కదారి పట్టించిన వారిపై చర్యలుతీసుకోవాలి




**జలదంకి, జులై21,ప్రభాతవార్త:**రైతన్నకు దక్కాల్సిన పంటల భీమా సొమ్మును పక్కదారి పట్టించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బి.జె.పి,జనసేన నేతలు డిమాండ్‌చేశారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక రైతుబరోసా కేంద్రంలో వ్యవసాయా దికారులతో వాలంటీర్లు కుమ్మకై పంటనష్టపరిహారంగా వచ్చిన లక్షల భీమాను బినామీపేర్లతో అవినీతికి పాల్పడిన వైనంపై మండిపడ్డారు. శుక్రవారం స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాల యం ఎదుట జండాలు చేబూని నాయకులు కార్యకర్తలు కదంతొక్కారు. వాలంటీర్ల వ్యవస్థపై నిప్పులు చెరిగారు. అన్నదాతల సొమ్మును అన్యాయంగ బొక్కిన వారిని వదలితే ఊరుకోమంటు నినాదాలు చేశారు. బైటాయించారు. ఈసందర్భంగ బి.జె.పి మండలాధ్యక్షుడు మారెళ్ళ బ్రహ్మారెడ్డి మాట్లడుతు రైతుల ముసుగులో అక్రమాలకు పాల్పడిన కొందరు అధికారులు, అందులో పాత్రదారులైన కొందరు వాలంటీ ర్లు,కొం దరు వ్యక్తులు కొన్ని లక్షల రూపాయలు అవినీతికి దిగారని మండిపడ్డారు. రైతుల ఎవరి భూమిఎంత వంట వివరాలు మీభూమి వెబ్‌సైటులోపొందుపరచిన వైనాన్ని గుర్తుచేశారు. అలాంటపుడ వ్యవసాయాదికారులకు ఏమీతెలియకుండ ఈఉదంతానకి పాల్పడివుంటార అని సూటిగ ప్రశ్నించాడు. కాబట్టి అందరికి తెలిసే ఇది జరిగిందని అన్నారు. కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మురళీకృష్ణనాయుడు రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చీకటి జీవోలు, చీకటిపాలన సాగుతుందని విమర్శించారు. బ్రాహ్మణక్రాక విషయం ఒక ఉదా హరణ మాత్రమేనని రైతుల ఈక్రాపు నుంచి అంతాచీకటి మయమేనని దుయ్యబట్టా రు. ఒక్క పంచాయతీ కేంద్రంలోనే రైతుబరోసా కేంద్రంలో షుమారు 78లక్షల పరిహారం అందరు కుమ్మకై బొక్కారంటే ఇక రాష్టం మెత్తంమీద ఎలా జరిగి వుంటుందోనన్న అనుమానాన్ని వ్యక్తంచేశారు. నిజమైన రైతులకు ఈక్రాపు పేరుతోనే అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. గతంలో ధాన్యం కొనుగోలు విషయంలోకూడా బడా మోసం జరిగిందని ఆవిషయంపై భారతీయ జనతాపార్టీ జిల్లా కలెక్టర్‌ను కలసి దాన్యం సేకరణలో అవినీతి జరుగుతుందని వివరించామని తెలిపారు. 50ఇళ్ళకు ఒక వాలంటీర్లను నియమించారు. వారికి రైతుల వివ రాలు తెలియదా అని ప్రశ్నించారు. అన్నీతెలిసే పక్కాగ ఈ స్వాహాకు పాల్పడ్డారని అన్నారు. అసలు ఈవాలంటీర్ల వ్యవస్త అన్నివ్యవస్తలను నాశనం చేయడానికి ఏర్పాటుచేశారని దుయ్యబట్టాడు. ఇంత జరిగినా అదికారులు వారిపై చర్యలు తీసుకోకుండ విచారణ అదీఇదీ అంటు కాలయాపన చేయడంలో ఆంతర్యమేమిటని అనుమానం వ్యక్తంచేశాడు. దోషులను రక్షించే ప్రయత్నంలోనే ఈజాగు వుందని ఆప్రయత్నాలను ఎట్టిపరి స్తితులలో ఊరుకోబోమని స్పష్టం చేశాడు. జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గుణుపుల కిషోర్ మాట్లాడుతు సమగ్ర సమాచారంతో ప్రజల సొమ్మును దోచుకునేందుకే వై.సి.పి ప్రభుత్వం ఈ వాలంటరి వ్యవస్తను ఏర్పాటుచేసిందని ఆరోపించారు. అందుకు బ్రాహ్మణక్రాక ఉదంతమే నిదర్శనమాన్నారు. గ్రామ ఆర్.బి.కెలో దాదాపు కోటిరూపాయలు రైతులు నష్టపరిహారం జరిగిందంటే దానికి వాలంటీర్ల చేతివాటం, ఉద్యోగుల అవినీతేనన్నారు. వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దనరెడ్డి జిల్లా వాడుగ వుండి అంతాషోచేస్తుంటాడని ఆర్.బి.కెలలో జరిగే తప్పుల తడకను కూడా గుర్తించలేకున్నాడా ఇంత దౌర్భాగ్యస్తితి ఎక్కడైనా వుందా అని ప్రశ్నించాడు. రాష్టంలో జరుగుంది ప్రజాపాలన కాదని అంతాదోపిడేనని అభివర్ణించాడు. బి.జె.పి, జనసేన కలయికలో జగన్‌మోహన్‌రెడ్డిని సాగనంపుతామని అన్నారు. అంతేకాకుండా అసలైన రైతులకు న్యాయం జరిపి, అవినీతి పరులపై చర్యలు తీసుకొనేదాక ఉపేక్షించమని కుండబద్దలు కొట్టారు. ఈకార్యక్రమంలో బి.జె.పి కిసాన్‌మోర్చ జిల్ల అధ్యక్షుడు బుజ్జిరెడ్డి, సీనియర్ నాయకుడు చల్లా హనుమారెడ్డి, బండారు తిరుపతిరెడ్డి, వడ్డే శ్రీనాద్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు బద్దిపూడి సుధీర్, ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య, జలదంకి మండల పార్టీ అధ్యక్షుడు తోట మురళి, కలిగిరి మండల అధ్యక్షుడు దిలీప్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదుపై కసరత్తులో పాల్గొన్న మాలేపాటి



**అల్లూరు, జులై 21 ప్రభాతవార్త** అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి సీనియర్ నేత బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఓటర్ల నమోదు కసరత్తుపై బూత్‌లెవల్ కమిటీలతో శుక్రవారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాలే పాటి మాట్లాడుతూ మండలంలోని తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ కన్వీనర్లు ఓటర్ల నమోదును జాగ్రత్తగా పరిశీలించి దొంగ ఓట్లను ఏరివేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అనుకూల వర్గీయుల ఓట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగిస్తుందని వాటిని గుర్తించి నమోదు చేయించాలని కోరారు. రాబోయే ఎన్నికలను తెలు గుదేశం కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అల్లూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, పలగాటి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట వెంకటేశ్వర్లరెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, మండల మైనార్టీ అధ్యక్షులు నజీర్‌బాషా, అలగర రమణయ్య, చెంతాటి రాజశేఖర్‌బాబు, కావలి జగన్మోహన్‌రావు, పెనుమల్లి శ్రీనివాసులురెడ్డి, దయాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరులో మణిపూర్ హింసాకాండపై నిరసన

**అల్లూరు, జులై 21 ప్రభాతవార్త** అంబ్కేదర్ యువజన సంఘం భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో అల్లూరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మణిపూర్ హింసాకాండలో గిరిజన మహిళలను వివస్త్రను చేసి అత్యాచారం చేసిన సంఘటనపై శుక్రవారం నిరసన చేపట్టారు. అనంతరం నిరసనకారులు మాట్లాడుతూ మణి పూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలన్నారు. గిరిజన మహిళలపై అత్యాచారం చేసిన వారిని ఉరితీయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లు సాల్మన్‌రాజు, పొంగులూరి ప్రసాద్, అనుపల్లి రాజుసుందరం, పొంగులూరి శ్రీనివాసులు, పొంగు లూరిసుధాకర్, ముసలి నవీన్, నక్కా గిరి, ఆదిశేషయ్య, బంగారయ్య, బత్తులరవీంద్ర పాల్గొన్నారు.



## పరిహారం పక్కదోవపై నిగ్గుతేల్చాలి

**జలదంకి, జులై21,ప్రభాతవార్త:**జలదంకి మండలం బ్రాహ్మణక్రాక రైతుబరోసాకేంద్రంలో జరిగిన అవినీతిపై నిష్పక్షపాత విచారరణ విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘ, రైతు కూలీసంఘ నేతలు డిమాండ్‌చేశారు. స్తానిక సురే చెంచురెడ్డి భవన్‌లో శుక్రవారం విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ళూరు మాల్యాద్రి ,సి.పి.ఐ, రైతుసంఘ జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గాబాబు, జలదంకి మండల రైతుసంఘ కార్యదర్శి డి మాల్యాద్రి, గ్రామ కమిటినేత యానాదయ్యలు మాట్లాడారు. కొంతమంది వాలంటీర్లు చేతివాటం ప్రదర్శించి వారి బందువర్గం, భూమిలేనివారికికూడా బినామీప్లేమీద పంటనష్ట సొమ్మను స్వాహాచేయడం దారుణమన్నారు. ప్రకృతి వైపరిత్యాల కారణంగ అన్నదాతలు తీవ్రంగ నష్టపోయిన సందర్బంలో ఆదుకునేందుకు ఫసల్‌భీమా వంటివి ప్రవేశపెడితే అధికారుల దనదాహం, నిర్లక్ష్యం తదితర కారణావల్ల అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నా రు. దీనిపై రైతాంగం చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. భవిషత్‌లో బ్రాహ్మణక్రాక లాంటి ఉదంతాలు జరుగకుండా వుండాలంటే అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని స్పష్టంచేశారు. ఇది వెలుగుచూసి వారంరోజులు కావస్తున్న ఇప్పటికి ఎవరిపై ఎలాంటి యాక్షన్ తీసుకోకపోవడంపై అనుమానం వ్యక్తంచేశారు. సరైనదిశలో విచారణ జరగకపోతే జిల్లావ్యాప్త ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.



## పేదరాలు నడవలేని వెంకాయమ్మకు ట్రైసైకిల్ అందజేసిన మాలేపాటి

**కావలి, జులై 21 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 31వ వార్డుకు చెందిన పేదరాలు నడవలేని వేమలి వెంకాయమ్మకు కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు చేతుల మీదుగా కావలి టిడిపి కార్యాలయ ఆవరణలో శుక్రవారం ట్రైసైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. కావలి పట్టణంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వేమలి వెంకాయమ్మ నడవలేని పరిస్థితిని లోకేష్‌బాబు దృష్టికి తీసుకొచ్చిందన్నారు. పెన్షన్ కూడా తొలగించారని, అనారోగ్యంతో నడవలేక బాధపడుతున్నానని లోకేష్‌బాబుకు గోడు వినిపించిందన్నారు.

ఆయన ఇచ్చిన హామీ మేరకు నారా లోకేష్ ట్రైసైకిల్ పంపారన్నారు. ఈ ట్రైసైకిల్‌ను ఆమెకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, మాలేపాటి సుబ్బానాయుడుకు, మంచాల ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.



## కొత్తూరు రామాలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం

**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :**మండలం కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభ మ య్యాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 18 లక్షల వ్య యం తో ఈజీర్ణోద్ధరణ పనులు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వ హించి చేపట్టారు. గత సంవ త్సరాలుగా ఈ ఆలయం మరమ్మతుల్లో ఉన్నా.. సంబంధిత దేవాదాయ శాఖ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎట్టకేలకు ఆలయ శాశ్వత ధర్మకర్తలు ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ తీసుకుని జీర్ణోద్ధరణ పనులు ఎట్టకేలకు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టారు. దీంతో కొత్తూరు గ్రామ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.



## బోగోలులో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం తనిఖీలు



**బిట్రగుంట, జులై 21 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలు మేజర్ పంచాయతీలో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం తనిఖీలు నిర్వహించింది. మండలంలో బోగోలు గ్రామ పంచాయతీని స్వచ్ఛ సర్వేక్షణ్‌కు ఎంపిక చేయడంతో పారిశుధ్యంపై స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం అవగాహన కల్పించడంతో పాటు ఎస్‌డబ్ల్యుపిసి సెంటర్‌ని ఏ విధంగా నిర్వహిస్తున్నారు, పారిశుధ్యంపై తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి జయమ్మ, జిల్లా స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ముగిసిన జగనన్న సురక్ష కార్యక్రమం



**బిట్రగుంట, జులై 21 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని జువ్వలదిన్నె, ఏనుగులబావి సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గత నెల రోజుల నుండి అన్ని గ్రామాల సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో అవసరమైన ధృవీకరణ పత్రాలు లబ్దిదారులకు అందించడం తెలిసిందే. జువ్వలదిన్నె, ఏనుగులబావి సచివాలయాలలో జరిగిన ముగింపు కార్యక్రమాలలో కావలి ఆర్డీవో శీనానాయక్ పాల్గొని లబ్దిదారులకు అవసరమైన ధృవీకరణ పత్రాలు అందజేశారు. జువ్వలదిన్నెలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఏనుగులబావిలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవితో పాటు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గ మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు ఎంపిక



**కావలి రూరల్, జులై 21 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులుగా చేగు నారాయణ, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులుగా ఆలా శ్రీనాథ్‌లను ఎంపిక చేశారు. శుక్రవారం కావలి పట్టణంలోని చింతాల వెంకట్రావు కార్యాలయంలో రాష్ట్ర చిరంజీవి యువత గౌరవసలహాదారు, సీనియర్ న్యాయవాది చింతాల వెంకట్రావు సమక్షంలో వీరికి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చిరంజీవి యువత గౌరవాధ్యక్షులు చింతాల వెంకట్రావు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు మార్కెట్ సురేష్, నెల్లూరు జిల్లా పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు హరిరెడ్డిలు మాట్లాడారు. గత అధ్యక్షుల పదవీ కాలం పూర్తవడంతో అఖిల భారత చిరంజీవి యువత గౌరవాధ్యక్షులు కొణిదెల నాగబాబు ఆదేశాల మేరకు గత 20 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న చేగు నారాయణను కావలి నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులుగా, ఆలా శ్రీనాథ్‌ను కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని తెలిపారు. వీరు అందరిని కలుపుకొని ఫ్యాన్స్‌కు ఏ అవసరం వచ్చినా అండగా వుండాలని తెలిపారు. చేగు నారాయణ, ఆలా శ్రీనాథ్‌లు మాట్లాడుతూ మాకు ఇచ్చిన బాధ్యతలను శిరసావహిస్తూ అందరిని కలుపుకొని పోతూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఫ్యాన్స్‌కు అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానుల రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్, కృష్ణారెడ్డి, కావలి పట్టణ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు సిద్దు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



**నెల్లూరు సిటీ, జూలై 21, ప్రభాతవార్త** డివిజన్‌లోని సమస్యలు అన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని నెల్లూరు రూరల్ 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి(ఒరిస్సా) స్థానికులకు భరోసా కల్పించారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు 23వ డివిజన్ పరిధిలోని అనగుంట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్, రైస్ కార్డులు, రేషన్ ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని వెల్ఫేర్ అధికారులకు సూచించారు. అమ్యునిటి సెక్రటరీని పిలిపించి అనుగుంట బ్యాంకు కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కి తెలియజేశారు.

## పారదర్శకంగా ఓటర్ల సర్వే పూర్తిచేయాలి

**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లకు సంబంధించి శుక్రవారం ప్రారంభమైన ఓటరు నమోదు సర్వే కార్యక్రమం పారదర్శకంగా పూర్తిచేసేలా బూత్ లెవల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు, వేగూరు గ్రామాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిపూర్ణమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకారం అందించాలన్నారు.

బూత్‌లెవల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటర్ల జావితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన సమాచారం పారదర్శకంగా సేకరించాలన్నారు. అదేవిధంగా ఇటీవల మరనించిన వారి సమాచారం కూడా సేకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



## వీఆర్ఏల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా గౌరవాధ్యక్షుడు కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలోపు వీఆర్‌ఏల సమస్యలు పరిష్కారం చేస్తానని, వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయినా నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. గతంలో తాము పోరాడి సాధించుకున్న డీఏ, ప్రభుత్వం సంక్షేమ పథకాలు కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క వీఆర్‌ఏ 13 వేల రూపాయల వరకు ఇచ్చిన డీఏను ఈ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన వీఆర్‌ఏలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏల సమసనయలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని సీఐటీయూ నాయకులు శేషయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల నేతలు నాగార్జున, పి. అశోక్, నీరజ, వెంకటరమణమ్మ, చిన్నవెంకయ్య, పవన్, సంజీవయ్య, సురేష్, సుమంత్, తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచాలి



**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు , తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలని సబ్ యూనిట్ అధికారి నాగరాజు అన్నారు. కోవూరు మండలం వేగూరు ఉన్నత పాఠశాలలో శుక్రవారం డెంగ్యూ నివారణ మాసోత్సవం సందర్భంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన, ర్యాలీ కార్యక్రమాలు చేపట్టారు. ప్రధానంగా ఈ డెంగ్యూ వ్యాధికి సంబంధించిన దోమలు మురికినీరు నిల్వ ఉండడం, పారుదల లేని కాలువ, చెత్తా చెదారాల్లో ఉత్పత్తి అవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసూన, సీహెచ్‌వో నరసమ్మ, ఎంపీహెచ్‌ఎస్ ఇలియాజ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు ఉన్నారు.

## పెయ్య దూడల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతా ల్లోని పాడి రైతులు పెయ్య దూడల ఉత్పత్తి పథ కాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచుకు నేందుకు అవకాశం ఉంటుందరి జిల్లా పశుగణా బి. వృద్ధి సంఘం ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమ య్య అన్నారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యాలయం లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం కింద మూడువేల పెయ్య దూ డలను ఉతనపత్తి చేయాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా పిండ మార్పిడి విధా నాన్ని కూడా ప్రవేశపెడుతున్నామని, రాష్ట్ర స్థాయిలో ఈ విధానం ద్వారా వంద దూడలను లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రధానంగా అంతరించిపోతున్న మేలుజాతి పశు సంపదను ఉత్పత్తి చేయ డమే కాకుండా పాల ఉత్పత్తి కూడా ఘననీయంగా పెంచడమే ఈ పథకాల యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పాడి రైతులు పెయ్యదూడల ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ వసంతరాయలు ఉన్నారు.

## ఈ నెల 24న మోటార్ సైకిల్ బహిరంగ వేలం



**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** కోవూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 24వ తేది సోమవారం 10 గంటలకు ఇటీవల దాడుల్లో పట్టుబడిన టీవీఎస్ మోటార్ సైకిల్‌ను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి తెలిపారు. శుక్రవారం కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంలో పాల్గొనే వారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు కలిగి ఉండడమే కాకుండా ప్రభు త్వం నిర్ణయించిన ధరలో 10 శాతం ధరావత్తు చెల్లించాలన్నారు. వేలంపాటలో వాహనం దక్కించుకున్న పాటదారులు పాడిన మొ త్తానికి చలానా జీఎస్‌టీ 12 శాతంతో కలిపి కట్టి వాహనాన్ని తీసుకోవాల న్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్ట ర్లపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా , అక్రమంగా ఇసుక నిల్వలు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## డంపింగ్ యార్డ్‌గా మారిన ఆయుర్వేద వైద్యశాల



**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** కోవూరు గ్రామంలో గతంలో ఎంతోమందికి ఆయుర్వేద వైద్యసేవలు అందించిన ఈ వైద్యశాల పరిస్థితి ప్రస్తుతం డంపింగ్ యార్డ్‌గా మారింది. గతంలో ఇక్కడ ఉన్న ఆయుర్వేద వైద్యశాలను సమీపంలో ఉన్న కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటి నుంచి వీటిపై సంబంధిత ఆయుర్వేద వైద్యశాఖ దృష్టి పెట్టిన దాఖలాలు లేకపోవడంతో ఎంతోమందికి వైద్యసేవలు అందించిన ఈ ఆయుర్వేద వైద్యశాల పశువుల దొడ్డిగానూ, డంపింగ్ యార్డ్‌గానూ మారింది. ఇటీవల కాలంలో ఆయుర్వేద వైద్యులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి పరిశుభ్రం చేసినా మరలా ఇది చెత్తాచెదారాలతో డంపింగ్ యార్డ్‌గా మారింది. ఇపపటికైనా సంబంధిత ఆయుర్వేద వైద్యశాఖ స్పందించి ఈ ప్రాంతంలో నూతన భవనం ఏర్పాటు చేసి ప్రజలకు తిరిగి ఆయుర్వేద వైద్యసేవలు అందించాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## ఈ నెల 26న మెగా జాబ్‌మేళా



**కోవూరు జూలై 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీ నగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 26వ తేది జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఆమె మా ట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ,సీడాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్‌మేళాలో 14 ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని నిరు ద్యోగ యువత ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. 10వ తరగతి నుం చి ఇంటర్ డిగ్రీ, డిప్లమా చదివిన నిరుద్యోగ యువత అందరూ ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ జాబ్‌మేళాకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 6301529271 , 8328101268 సంప్రదించాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## 2వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల దీక్షలు



**కావలి, జులై 21 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు చేపట్టిన దీక్షా శిబిరం శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, మున్సిపల్ యూనియన్ కార్మిక నేతలు బిడదల రమేష్, తురక శీనయ్య, ఎస్.ఆనందరావు, ఒంగోలు రమేష్, శివకోటయ్య, చినపాలయ్య, జలదంకి బాబు, రావినూతల తిరుపతి, క్లబ్ డ్రైవర్స్ డి.అశోక్, ఇ.ప్రసాద్‌లు మాట్లాడారు. పారిశుధ్య కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన పర్మినెంట్ హామీని ఇప్పటికైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు రెండు రోజులుగా వివిధ రకాలుగా ఆందోళనలు కొనసాగిస్తున్నారన్నారు. ఈ నెల 27వ తేది లోపల మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, డైలీ కార్మికులను ఔట్‌సోర్సింగ్‌లో చేర్చాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సంక్షేమ పథకాల్ని వర్తింపజేయాలన్నారు. రావాల్సిన వస్తువులను, బకాయిలను వెంటనే ఇవ్వాలన్నారు. తాము ఇచ్చిన గడువు లోపల పరిష్కరించకపోతే విధులకు స్వస్తి మున్సిపల్ కార్యాలయాల్ని ముట్టడిస్తామని హెచ్చరికలు చేశారు. శిబిరంలో సిఐటియు నేతలు, మున్సిపల్ కార్మికులు ప్లేకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన నినాదాలు చేశారు.

## మణిపూర్ దుశ్శాసన పర్వాన్ని తీవ్రంగా నిరసించాలి

**కావలి, జులై 21 ప్రభాతవార్త** బిజెపి ప్రభుత్వ పాలనలో భారతీయ మహిళల మాన ప్రాణాలు బజారు పాలయ్యాయని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద, కార్యదర్శి జి.అమరజ్యోతి, చైర్‌పర్సన్ ఎస్.ప్రభావతి, పార్వతీశంకర్, విద్యావతి, సుజాతలు తెలిపారు. మణిపూర్ సంఘటనను ఖండిస్తూ వారు శుక్రవారం మాట్లాడారు. 80 రోజుల క్రితం మే 3వ తేది ఇద్దరు బలహీనవర్గాల మహిళలపై జరిపిన దారుణ కాండన్నారు. అక్కడ ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిషేధించడం వల్ల ఈ దారుణ సంఘటన 80 రోజుల తర్వాత వెలుగుచూసిందన్నారు. ఇది భారతమాతనే మానభంగం చేసినట్లుగా భావించదగ్గ దుశ్చర్య అని తెలిపారు. ఇది వెలుగు చూసాక కులమత రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు నిరసించి ఖండించాలన్నారు. కేంద్ర, మణిపూర్ బిజెపి ప్రభుత్వాలను నిలదీయాలన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి పొలాల్లో వంద మందికిపైగా మృగాళ్లు పైనపడి అత్యంత దారుణంగా అత్యాచారం చేయడాన్ని జీర్ణించుకోలేనిదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, వామపక్షాలు, మహిళా సంఘాల ప్రమేయం లేకుండా ప్రజల ఆగ్రహాన్ని నిరసనలతో మీడియా ద్వారా వ్యక్తం చేయాల్సిన తరుణం ఇదన్నారు. తరలివచ్చి మనోభావాలను ప్రకటించి నిరసనకు పిలుపు ఇవ్వాలన్నారు. ప్రధాని మోడీ బేఠి బచావో, బేటి పడావో అన్న మాటల బ్రహ్మను వీడాలన్నారు. ఈ దారుణ సంఘటనపై ప్రతి ఒక్కరు నిరసన ప్రదర్శనకు సిద్దం కావాలని వారు పిలుపునిచ్చారు.

## వైద్యశిబిరానికి పది వేల రూపాయల మందుల్ని వితరణ చేసిన మహేంద్రరెడ్డి



**కావలి, జులై 21 ప్రభాతవార్త** కా వలి సంయుక్త సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ఈ నెల 23వ తేది కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్యశిబిరానికి శుక్రవారం శ్రీ రాజ్యలక్ష్మి మెడికల్ అండ్ ఫ్యాన్సీ షాపు అధినేత డి.మ హేంద్రరెడ్డి పది వేల రూపాయలు విలువ చేసే మందుల్ని ఉచితంగా అందజేశారు. మహేంద్ర దాతృత్వానికి సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీధర్‌రెడ్డికి శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మాతంగి

**నెల్లూరు జూలై 21, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు, పార్టీ గెలుపుకు కోసం అందరిని కలుపుకని పొమ్మన్న ఒక్కమాటకు కట్టుబడి శుక్రవారం బుజబుజనెల్లూరులోఉన్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ నివాసానికి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వెళ్ళి మాతంగిని పలుకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డిని కృష్ణ శాలువా ఆయనను ఇంటిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాతంగి కృష్ణలు దాదాపు రాజకీయల గురించి గంటపాటు చర్చించుకున్నారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ రాజకీయంగా గతంలో అనేక విభేదాలు శ్రీధర్‌రెడ్డితో ఉన్నా జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పార్టీ కోసం అందరితో కలిసి ముందుకుసాగమన్న మాటకు రూరల్ నియోజకవర్గంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి గెలుపుకి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన కమీషనర్ వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 21, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 22/1, 22/4 మదర్ థెరిసావీధి, వేదాయపాలెం సచివాలయాలను కమీషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్‌స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిష్టరు, స్పందన రిజిష్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం పారదర్శకంగా అందరికి చేరువయ్యేలా సచివాలయం సెక్రటరీలు కృషి చేయాలని కమీషనర్ సూచించారు. చిన్న పిల్లలకు ఆధార్ నమోదు, జనన ధృవీకరణ పత్రాలు మంజూరు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి సంబంధిత పత్రాలను సురక్ష కార్యక్రమంలో అందజేయాలని కమీషనర్ ఆదేశించారు. సచివాలయంలో పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమీషనర్ సూచించారు. ఎస్‌డీజీ సర్వే, భూ హక్కు సర్వే, ఏపీ సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సూచించిన యాక్షన్‌ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, నగర పాలకసంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమీషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 21, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమీషనర్ వికాస్ మర్మత్ క్షేత్రస్థాయిలో శుక్రవారం పర్యటించారు. స్థానిక కొత్తూరు, రామకోటయ్య నగర్, పరమేశ్వరి నగర్, రెడ్‌క్రాస్ భవనం సమీపంలో ప్రాంతాలకు స్వయంగా వెళ్లి ఫిర్యాదులతో మాట్లాడారు. ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం అందించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ అధికారులు దేవికుమారి, దశయ్య, దేవేంద్ర, ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకార కుటుంబాల స్వయం ఉపాధికి అధిక ప్రాధాన్యం



**నెల్లూరు అర్బన్, జూలై 21,ప్రభాతవార్త** మత్స్యకార కుటుంబాల స్వయం ఉపాధి మరింత మెరుగుపడేలా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో నూతన ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్లను అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, మత్స్యశాఖ జాయింట్ డైరక్టర్ నాగేశ్వరరావులతో కలిసి ఒక్కొక్కటి 4.62 లక్షల రూపాయల విలువ గల రెండు ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్లను మత్స్యకార లబ్దిదారులైన కోవూరు మండలం, పెద్ద పడుగుపాడుకు చెందిన ఎన్.రాఘవేంద్ర, సైదాపురంకు చెందిన కే.అనంతయ్యలకు అందజేయడం జరిగింది. ఇందులో 1.80 లక్షల రూపాయలు సబ్సిడీ కాగా, లబ్దిదారుని వాటా 2.82 రూపాయలు. ఈ సందర్భంగా ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్ల పనితీరును మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం



**నెల్లూరు జూలై 21, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు సర్వం సిద్ధంగా ఉందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 27, 28, 32, 33 డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో టీడీపీని బలోపేతం చేయడమే మన ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని వారిని కోరారు. పటిష్టమైన నిర్మాణమే మన ధ్యేయమని శ్రీధర్‌రెడ్డి అన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా సమిష్టిగా పనిచేసి రూరల్‌లో టీడీపీ గెలుపుకి నాంది పలకాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్‌ఖాన్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నావూరు శైలేంద్రబాబు, ఊరందూరు సురేంద్రబాబు, మన్నెం పెంచలనాయుడు, తలపల జయవర్ధన్, అల్లాబక్షు, మురహరి, శాంతినాయుడు, చెక్క సాయిసునీల్, హజరత్‌నాయుడు, కనపర్తి గంగాధర్, వడ్లమూరి రమేష్, తోట సునీల్, మెట్టు క్రాంతి, తోట శోభారాణి, అరుణమ్మ జలదంకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో టీడీపీ జెండాను ఎగురవేద్దాం



**నెల్లూరు జూలై 21, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, కష్టపడి పనిచేసే కార్య కర్తలు ఉన్నారని వారందరికీ అండగా ఉందామని నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ముఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొంగూరు మాట్లాడుతూ క్లస్టర్లలో గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి, వైసీపీ చేసిన అవినీతి గురించి నారాయణ అడిగితెలుసుకున్నారు. ఓటరు నమోదు కార్యక్రమం, హౌస్ మ్యాపింగ్‌లను పక్కాగా నిర్వహించాలని ఆయన సూ చించారు. లోకేష్ పాదయాత్రతో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందన్నారు. ఎన్నికల వరకు అందరు కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాని వ్యక్తం చేశారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని, అందరి జీవన విధానాలు మెరుగు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు ముప్పాళ్ళ విజేతరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జులు, నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ ర్యాంకర్లకు ప్రోత్సాహకాల అందజేత



**నెల్లూరు, జులై21 ప్రభాతవార్త-విద్య** నగరంలోని సాధిన నారాయన మెడికల్ కళాశాల ఆటిడోటరియంలో శుక్రవారం నారాయణ విద్యాసంస్థల సక్సెస్‌మీట్-2023ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నారాయణ విద్యాసంస్థలడైరెక్టర్ డాక్టర్ సింధూర నారాయణ పాల్గొని వారి సంస్థల్లో విద్యను అభ్యసించి జాతీయస్థాయి పరీక్షల్లో అగ్రగామికగా నిలిచిన ర్యా ంకర్లకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పోటీ పరీక్షలు ఏదైనా అగ్రస్థానం మాత్రం తమదేనన్నారు. ఐఐటి జాతీయ స్థాయిలో మెయిన్స్ పరీక్షల్లో 300 మార్కులకు 300సాధించిన తమ విద్యార్థి పి.లోహిత్ ఆదిత్యసాయి జాతీయస్థాయిలో రెండవ ర్యాంకును సాధించటమే ఇందుకు ప్రత్యక్ష నిద ర్శనమన్నారు. అలాగే నీట్ 2023 ఫలితాల్లో కూడా ఎస్.వి.ఎల్ సాహితి 690 మార్కులు సాదించి సత్తా చాటిందని గుర్తుచేశారు. ఐఐటిలో 53మంది విద్యార్థులు, ఎన్ఐటిల్లో 155మంది, బిట్స్‌పిలానీకి 57మంది, ట్రిబుల్ ఐటి, జిఎఫ్‌టి వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో తమ విద్యార్థులు ప్రవేశాలు సాధించారని ఇది తమకెంతో గర్వకారణమన్నారు. భవి ష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జాతీయస్థాయలో రెండవ ర్యాంకు సాధించిన పి.లోహిత్ ఆదిత్యసాయికి రూ.5లక్షల నగదును బహూకరించారు. అలాగే జాతీ స్థాయి పరీక్షల్లో సత్తా చాటిన వారికి ప్రోత్సాహకాలతోపాటూ పురస్కారాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నారాయన విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డివిజయభాస్కర్‌రెడ్డి, కోర్‌డీన్ జయకుమార్‌రాయుడు, డిజిఎం మధుసూధన్‌రెడ్డి, మహేష్, డీన్స్, ఏజిఎం, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మహిళలు మహాశక్తుల్లా పాటుపడాలి



**కావలి, జులై 21 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు మహిళలు మహాశక్తులుగా మారి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సు బ్బానాయుడు పిలుపునిచ్చారు. కావలి టిడిపి పార్టీ కార్యాలయంలో మాలేపాటి నాయకత్వంలో శుక్రవారం మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలు అనుకుంటే సాధించలేనిదేమి లేదన్నారు. మహిళలు మహాశక్తిలా ప్రజల్లోకి దూసుకెళ్లి పార్టీని గెలిపించేలా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, రూరల్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వాయిల రుక్మణమ్మ,మహిళా నేతలు కొల్లూరు అశ్వని, అమరజ్యోతి, కట్టమూరు శ్రీదేవి, శ్రీలక్ష్మి, రాధమ్మ, సుప్రజ, హసీనా, తదితర మహిళలు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ఏగూరు చంద్రశేఖర్, మంచాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**అల్లూరు, జులై 21 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని పురిణి, గద్దగుంట గ్రామాలలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పురిణి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గద్దగుంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ని అందజేసి పథకాల అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దఎత్తున సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్రంలో అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు సంక్షేమ పథకాలు అందుకున్నారని తెలిపారు. అర్హులైన వారు సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ వేణమ్మ, వైసిపి సీనియర్ నాయులు నీలం సాయికుమార్, గద్దగుంట సర్పంచ్ మల్లికార్జున, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొసైటీ ముసుగులో దళారులు చేపల విక్రయాలు

### మామూళ్ల మత్తులో మత్స్యశాఖ అధికారులు



**సైదాపురం జులై 21 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో నివశిస్తున్న పేదలకు కుటుంబ పోషణ కొరకు గ్రామంలో ఉన్న గుంటలు, రిజర్వాయర్, చెరువులలో పట్టుకొని తిని మిగిలిన వాటిని ఆ గ్రామంలో అమ్ముకొని జీవనాధారం పొందేందుకు ప్రభుత్వం సొసైటీ సంఘాలను ఏర్పాటు చేసింది.కావున ఆసంఘంలో ఉండే సభ్యులు మాత్రమే ప్రభుత్వ రాయితీలు పొందుతు బ్రతుకు తెరువుకోసం చేపలు పట్టుకొని కుటుంబాన్ని పోషించుకోవాలని కాని మత్యశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల సొసైటీలో ఉన్న కొంతమంది సభ్యులు దళారులతో కుమ్మకై సభ్యులతో కాకుండా బయటవారి చేత చేపలను పట్టిస్తు యదేచ్ఛగా ఇతర ప్రాంతాలకు చేపల విక్రయాలు చేస్తున్న సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో మత్యశాఖ అధికారులు సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంఘంలో సుమారు 18 మంది సభ్యులున్నారు. వారందరికి చేపలు పట్టడం తెలిసి వుండడంతో చేపలకొరకు వలలు వేయడంలో నైపుణ్యం కలిగి ఉండాలని ఈ అర్హతలు ఉన్న వారే సభ్యులుగా ఉండాల్సి వుంది. ఈ సొసైటీలో ఉన్న సభ్యుల కుటుంబపోషణ కొరకు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం చెరువులకు చేపపిల్లల్ని ఇస్తు ఆప్రాంతంలో పుట్టే చేపలను కూడా పట్టుకొని జీవనం పొందాలనే అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో రామసాగరం గ్రామంలో ఉన్న రామానాయుడు చెరువుకు సంబంధించి సహకార సంఘంలో ఉన్న కొంతమంది సభ్యులు దళారులతో చేతులు కలిపి వారి వద్ద నుండి సుమారు 3 లక్షల రూపాయాలు తీసుకొని చేపలు పట్టేందుకు చెరువును వారికి అమ్మేవేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆ దళారులు రామానాయుడు చెరువుకు సుమారు 25 లక్షల రూపాయాలతో చేపపిల్లలను వదిలి సొసైటీ సభ్యులకు ఎటువంటి సంబంధం లేకుండా బయట ప్రాంతాల కూలీలను తీసుకొనివచ్చి వారి చేత చేపలను పట్టించి సొసైటీ ముసుగులో భయటప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. బ్రతుకుదెరువు కోసం పేద కుటుంబాలు చేపలు పట్టుకొని జీవించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సొసైటీలో సభ్యులు లేకుండా బయట ప్రాంతాల వారు చేపలు పట్టడంతో ప్రభుత్వ ఆశయాలను నీరుగారుస్తున్నారు. మత్యశాఖ అధికారులకు ఈ తతంగం తెలిసినా చూసి చూడనట్లు వ్యవహారిస్తు దళారులకు కొమ్ముకాస్తు అదిక మొత్తంలో మాముళ్ళు తీసుకొని ప్రభుత్వ ఆశయాలకు తోట్లు పొడిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొసైటీ ముసుగులో గ్రామంలో జరుగుతున్న చేపల విక్రయాలపై జిల్లా అధికారులు స్పందించి లక్షలలో సొమ్ము చేసుకున్న సభ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై మత్యశాఖ అధికారి సురేష్‌ని వివరణ కోరగా సభ్యులే చేపలు పట్టుకుంటున్నారని చెబుతు సరైన సమాధానం చెప్పకుండా మాటదాట వేశారు.

## తుమ్మలపెంట రోడ్డులోని లేఅవుట్‌లో రహదారి ప్రభుత్వ భూమి

**కావలి, జులై 21 ప్రభాతవార్త** కావలి పట్టణం తుమ్మలపెంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లేఅవుట్ భూమిలో రహదారి పోరం బోకు ప్రభుత్వ భూమి వుందని ఈ స్థలంలో ఎ టువంటి కార్యకలాపాలు జరిపినా చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని కావలి తహ శీల్దార్ పేరుతో శుక్రవారం హెచ్చరిక బోర్డును విఆర్వో బాలయ్య ఏర్పాటు చేశారు. అయితే ఈ లేఅవుట్ వేస్తున్న వ్యక్తులు పట్టణంలో ప్రము ఖులు కావడంతో రెవెన్యూ వేసిన హెచ్చరిక బోర్డు తీవ్ర సంచలనం సృష్టించింది. చర్చనీయాంశానికి దారితీసింది. అయితే రెవెన్యూ అధికారులు ప్రతి చోట హెచ్చరిక బోర్డులు వేయడం, పక్క రోజు అక్కడ ఆ బోర్డులు కనపడకపోవడంతో రెవెన్యూ ముదుపుల బాగోతానికి ఇవి నిదర్శనాలు అని రియల్టర్లు, పట్టణ ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. కావలి మందాటి చెరువు వద్ద వేసిన రెవెన్యూ హెచ్చరిక బోర్డు రెండో రోజే అక్కడ కనపడలేదు. అలాగే తుమ్మలపెంట రోడ్డులు పలు చోట్లఈ హెచ్చరిక బోర్డులు దర్శనమివ్వడం, పక్క కానరాకపోవడంతో ఈ స్థలాలు కొనవచ్చా లేదా అన్న అయోమయంలో కొనుగోలుదారులు వున్నారు. తుమ్మలపెంట రోడ్డులో వేసిన ప్రతి లేఅవుట్‌లో కాలువలు మాయం కావడం, రహదారి పోరంబోకు స్థలాలు కబ్జాకు గురయ్యాయన్న విమర్శలు కూడా లేక పోలేదు. ఈ రోజు తహశీల్దార్ ఆదేశాలతో రెవెన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని విఆర్వో బాలయ్య తెలిపారు.

## "నారాయణ" ప్రిన్సిపాల్స్‌కు ఓరియంటేషన్ ప్రోగ్రామ్




**నెల్లూరు, జులై21 ప్రభాతవార్త-విద్య** నారాయణగ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఆరు జిల్లాలకు చెందిన నారాయణ విద్యాస ంస్థల ప్రిన్సిపాల్స్‌కు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ని నిర్వహించారు. రెండు రోజులపాటూ జరుగనున్న ఈ కార్యక్రమంలో ముఖ్యఅ ధితిగా నారాయణ గ్రూప్స్ డైరెక్టర్ డాక్టర్ శరణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు 6 జిల్లాలకు చెందిన తమ విద్యాసంస్థల్లోని 100మందికి పైగా ప్రిన్సిపాల్స్‌ను ఒకే వేదిక వద్ద చూడటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు సరళమైన విద్యను అత్తుతంగా బోధించటమే లక్ష్యంగా అందరూ పనిచేయ్యాలన్నారు. అలాగే 2023-2024 విద్యాసంవత్సరానికి సంభందించి 20 రకాల సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్‌ను అకడమిక్ ప్రోగ్రామ్స్‌కి అనుసంధానం చేయటం జరిగిందని దీనిపై అందరికి అవగాహక కల్పించేందుకు రెండురోజులపాటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు విద్యార్థులకు సరళతరంగా విద్యను బోధిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అదునాతన టెక్నాలజీని వినియోగిస్తున్నామన్నారు. రెండురోజులపాటూ జరుగునున్న ఈ కార్యక్రమాన్ని అందరూ సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ఆర్ అండ్‌డి హెడ్స్ నరేష్, రాజేష్, దివ్య, భారతి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అవగాహనతో హెచ్ఐవి నియంత్రణ




**వింజమూరు, జులై21ప్రభాతవార్త:** ప్రజలందరూ సమగ్ర అవగాహనతోనే హెచ్ఐవిని నియంత్రించవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నియంత్రణా సంస్థ సమన్వయకర్త ఎస్.కె.మున్ని పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చాకలికొండ గ్రామ సచివాలయం వద్ద ఎయిడ్స్ వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మున్ని మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్షలను ప్రభుత్వ వైద్యకేంద్రాల్లో ఐసిటిసి, పిపిటిసిటిలో ఉచితంగానే పరీక్షలు నిర్వహిస్తారన్నారు. బిడ్డల సంరక్షణ దిశగా ముందస్తు చర్యలకు ఉపక్రమించే లక్ష్యాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు ఈ పరీక్షను చేయించుకున్న పక్షంలో ఎంతో ప్రయోజనకరమన్నారు. ప్రజలు వైద్యపరీక్షలకోసం ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో ఇంజక్షన్ సమయంలో నూతన, స్టెరిలైజేషన్ నీడిల్స్‌ను ఉపయోగించేలా జాగ్రత్తలు వహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమయితే ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంక్‌లనుండి రక్తసేకరణ చేసి రక్తాన్ని ఎక్కించుకోవాలన్నారు. ఆసుపత్రిలో హెచ్ఐవి పరీక్షలు చేయించుకున్న వారు తమకు అందజేసిన సర్టిఫికేట్లను సమగ్రంగా పరిశీలించాలన్నారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో హెచ్ఐవి విభాగాల్లో ఉచిత సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ ప్రతినిధి సదానందం, అంగన్‌వాడీ , ఆశాకార్యకర్తలు శ్రీదేవి, లక్ష్మీదేవి తదితరులుపాల్గొన్నారు.

## విఆర్ఏలకు గౌరవ వేతనం అధికంగా చెల్లించాలి



**కందుకూరు, జులై21,ప్రభాతవార్త** కందుకూరు మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద రెండవ రోజు విఆర్ఏల ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి విఆర్ఏలు మండల అధ్యక్షులు జె.రామయ్య అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గౌస్ మాట్లాడుతూ తక్షణమే వీఆర్ఏల సమస్యలు పరిష్క రించాలని, ప్రభుత్వం వెంటనే వీఆర్ఏల నాయకత్వాన్ని చర్చలకు పిలిచి మాట్లాడాలన్నారు. ఈ రోజు పెరిగిన ధరలు విద్య, వైద్యం చూసినప్పుడు కనీసం కుటుంబం జీవించాలంటే 21వేలు అవుతుందని ఒకపక్క న్యాయస్థానం చెబుతున్నా ప్రభుత్వాలు మాత్రం తక్కువ వేతనాలు వెట్టిచాకిరి చేపిస్తుందన్నారు. విఆర్ఏలు అందరూ ఐక్యంగా ఉండి సమస్య పరాష్కారం అయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. రోజేయే రోజుల్లో వీఆర్ఏల సమస్యల పరిష్కారం కొరకు జరిపే పోరాట కార్యక్రమాలలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గాలు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల కార్యదర్శి జి. రమేష్, జె.రత్నం, ఎస్.కె కాలేషా, సురేష్, మండల విఆర్ఏలు పాల్గొన్నారు.

## రిజెక్ట్ అయిన టిడ్కో గృహాలను కొత్తవారికి కేటాయించండి




**నెల్లూరు కార్పొరేషన్, జూలై 21, ప్రభాతవార్త** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో వివిధ కేటగిరీల ద్వారా కేటాయించబడిన టిడ్కో గృహాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ పక్రియలో వివిధ కారణాల రీత్యా రిజెక్ట్ అయిన గృహాలను పేపరు ప్రకటన ద్వారా నూతన లబ్దిదారులకు అందజేయాలని కమీషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వారు నిర్దేశించిన జీవోఆర్‌టీ నెం429 అనుసరించి నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో మెప్మా, టిడ్కో విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నందున, లబ్దిదారుడు మరణించిన కారణం చేత లబ్దిదారునికి గృహంను తీసుకొనుటకు ఇష్టపడనందున, లబ్దిదారుల అడ్రస్సులు దొరకనందున, లబ్దిదారులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లిన కారణం చేత రిజిస్ట్రేషన్ పక్రియ 100శాతం పూర్తి కానందున ఇతర కారణాల చేత నగర పాలక సంస్థ కార్యాలయానికి లబ్దిదారులు దరఖాస్తుల ద్వారా తెలియజేసినందున వాటన్నింటిని మరి ఒకసారి పునఃపరిశీలించి వాటిని రద్దు పరచి సదరు స్థానంలో వేరొక లబ్దిదారులకు కేటాయించుటకు ప్రభుత్వం వారు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డవలప్‌మెంట్ ఈనెల 5న సమాన పక్రియ పద్దతిని సవరించుచు వాటికి అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. గృహాలను సొంతం చేసుకోవడానికి అయిష్టత చూపుతున్న వారికి నోటీసులు జారీ చేసి వారి స్థానంలో నూతనంగా దరఖాస్తులు స్వీకరించి గృహాల మంజూరు పక్రియను వేగవంతం చేయాలని కమీషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ రవీంద్ర, ఎల్‌డీఎం ప్రదీప్ కుమార్, హౌసింగ్ సిద్దిక్, హౌసింగ్ కోఆర్డినేటర్ రామసుబ్బయ్య, సీఎంఎం పెంచలయ్య, జరీనా, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.